# జనవాహిని






ప్రచురణ :తెలంగాణ, | సంపుటి-08 | సంచిక :92 | శనివారం 27 , జనవరి, 2024 | పేజీలు : 8 | వెల : 2/-


# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన





- నిరంకుశ ప్రభుత్వాలకు తావులేదు
- గత పదేళ్లలో రాజ్యాంగ విలువలకు తిలోదకాలు
- ప్రస్తుత ప్రజాపాలనలో ప్రజలకు చేరువగా ప్రభుత్వం
- పథకాల అమలు..హామీలు నెరవేర్చే క్రమంలో నిర్ణయాలు
- టిపిపిఎస్సీ ప్రక్షాళనతో నిరుద్యోగులకు మంచి రోజులు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ కీలక వ్యాఖ్యలు




**హైదరాబబాద్,,జనవరి26** గణతంత్ర దినోత్సవం సందర్భంగా తెలంగాణ గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలను ఎత్తి చూపారు. 'పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో రాజ్యాంగ విలువలు విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రజా ప్రభుత్వంలో వాటిని నిర్మించుకుంటున్నాం. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పాలన సాగించినప్పుడే ప్రజాస్వామ్యం ఫరిడవిల్లుతుందన్నారు. సంక్షేమ, అభివృద్ధి ఫలాలు ప్రతి పేదవాడికి అందుతాయి. ఏకపక్ష నిర్ణయాలు, నియంత పోకడలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని వ్యాఖ్యానించారు. కొత్తగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలులభించాలనే లక్ష్యంతో పని చేస్తోందని' తమిళి సై సౌందర రాజన్ సందేశం ఇచ్చారు. గత పదేళ్లలో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది. గవర్నర్ తమిళి సై సౌందర రాజన్, అప్పటి సీఎం కేసీఆర్ మధ్య పడలేదు. ఈ విషయాన్ని తన ప్రసంగంలో ప్రధానంగా ప్రస్తావించారు. పబ్లిక్ గార్డెన్‌లో జరిగిన వేడుకల్లో ఆమె జెండా ఆవిష్కరించి గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా పాలకులు వ్యవహరించిన సమయంలో ప్రజల తీర్పుల ద్వారా అధికారాన్ని నియంత్రించే శక్తి రాజ్యాంగం ఇచ్చింది. రాజ్యాంగ స్ఫూర్తితో, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. తెలంగాణ రాష్ట్రంలో పాలన రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా జరినప్పుడు, ఆ పాలనకు చరమగీతం పాడే అవకాశం ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు. యువత విషయంలో గత ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది. టీఎస్పీఎస్సీ ప్రక్షాళన పక్రియ జరుగుతోంది. పక్రియ పూర్తి కాగానే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ పక్రియ ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమంలో 1,25,84,383 దరఖాస్తులు ప్రభుత్వానికి అందాయి. వీటిలో ఐదు గ్యారెంటీలకు సంబంధించి 1,05,91,636 దరఖాస్తులు కాగా, ఇతర అభ్యర్థనలకు సంబంధించి 19,92,747 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను ప్రస్తుతం శాఖల వారిగా క్రోడీకరించి, కంప్యూటరీకరించి వాటి పరిష్కారానికి కార్యచరణ ప్రణాళిక రూపొందుతోందన్నారు. పెట్టుబడుల సాధన కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని బృందం దావోస్ లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరు కావడం, గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.40,232 కోట్ల మేర పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకోవడం తెలంగాణ పురోగమనానికి సంకేతం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని, వారి బృందాన్ని అభినందిస్తున్నాను. ఈ ప్రయత్నం రాష్ట్రంలో పారిశ్రామిక వృద్ధికి... తద్వారా ఉపాధి అవకాశాల కల్పనకు ఉపకరిస్తుందని విశ్వసిస్తున్నాను. మహాత్మ జ్యోతి రావు పూలే ప్రజా భవన్ లో ప్రతి మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలు వినేందుకు మంత్రులు అందుబాటులో ఉంటున్నారు. సచివాలయంలో సామాన్యుడు సైతం వచ్చి ముఖ్యమంత్రిని, మంత్రులను కలిసి సమస్యలు చెప్పుకునే స్వేచ్ఛ వచ్చింది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాలు, గిజనులు, మైనారిటీ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా పాలన అడుగులు వేస్తోంది. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా పాలన సాగాలని, అభివృద్ధిలో తెలంగాణ అత్యున్నత శిఖరాలకు చేరాలని... సంక్షేమంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలని మనసారా కోరుకుంటున్నాను. అంటూ అంబేద్కర్ చెప్పిన కొటేషన్‌తో తన ప్రసంగాన్ని గవర్నర్ ముగించారు. పరేడ్ గ్రౌండ్స్‌లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు.

## బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే
## గవర్నర్ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబబాద్,,జనవరి**

అధికార కాంగ్రెస్ పార్టీ, బీజేపీలపై మాజీ మంత్రి హరీష్‌రావు మరోసారి ఫైర్ అయ్యారు. ఎక్స్ వేదికగా ఇరు పార్టీలపై విరుచుకుపడ్డారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం వ్యవహారంపై స్పందిస్తూ.. కాంగ్రెస్, బీజేపీల రహస్యమైత్రి మరోసారి బయటపడిందన్నారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో రెండు పార్టీల మధ్య ఉన్న అవగాహన బట్టబయలు అయిందన్నారు. బీజేపీ ఎజెండాకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీకి మేలు చేసే విధంగా గవర్నర్ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాజకీయ పార్టీల్లో కొనసాగుతున్నారనే కారణంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సిఫారసు చేసిన అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా నియమించడానికి ఈ గవర్నర్ నిరాకరించారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏకంగా ఓ రాజకీయ పార్టీ అధ్యక్షుడినే సిఫారసు చేస్తే గవర్నర్ ఆమోదించారన్నారు. ఇది ద్వంద్వ నీతి కాదా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా గవర్నర్ వ్యవహరించడం కాదా ? గతంలో కూడా క్రీడా, సాంస్కృతిక , విద్యా సామాజిక , సేవ రంగాల్లో కృషి చేసిన వారిని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా సిఫారసు చేసింది. అప్పుడు కూడా గవర్నర్ రాజకీయ కారణాలతో వాటిని ఆమోదించలేదు. మరి ఇప్పుడు ఎందుకు ఆమోదించారని అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ , బీజేపీ రెండు పార్టీలు ఒక్కటై బీఆర్ఎస్ పార్టీని అణగదొక్కాలని చూస్తున్నాయన్నారు.



## రాష్ట్రం కోసం పనిచేసేది
# బిఆర్ఎస్

త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాల న్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోట్రోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు.

## గవర్నర్ పక్షపాత ధోరణి గమనిస్తున్నారు
## ఎమ్మెల్సీల ఎంపికపై కెటిఆర్ ఆగ్రహం

గవర్నర్ తమిళి సై సౌందర రాజన్ వ్యవహరిస్తున్న పక్షపాత తీరును తెలంగాణ ప్రజలంతా గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. శుక్రవారం నాడు తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... గవర్నర్ కోటా కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణలను ఎమ్మెల్సీగా అవకాశం కల్పిస్తే వారి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తమిళి సై తిరస్కరించారని.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రకటించిన ఆ ఇద్దరు ఎమ్మెల్సీల్లో కోదండరాంను ఎలా అమోదించారని ప్రశ్నించారు. దాసోజు శ్రవణ్.. తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడారని.. కుర్ర సత్యనారాయణ ఎరుకల సామాజిక వర్గానికి చెందిన వారని తెలిపారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు



**కర్తవ్యపథ్‌లో జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ముర్ము**
**ఆకట్టుకున్న శకటాలు..సైనిక విన్యాసాలు**
**సత్తా చాటిన యుద్ధ ట్యాంకులు..ఆయుధ సంపత్తి**
**ముఖ్య అతిథిగా హాజరైన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్**
**అమర జవాన్లకు నివాళి అర్పించిన ప్రధాని మోడీ**

దేశ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ముువ్వన్నెల జాతీయజెండా ఆవిష్కరించారు. కర్తవ్యపథ్‌కు చేరుకున్న తర్వాత రాష్ట్రపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.. గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేడుకలకి ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్ హాజరయ్యారు. ముర్ముతో కలిసి మాక్రాన్ సంప్రదాయ గుర్రపు బగ్గీలో వేదిక వద్దకు వచ్చారు. దాదాపు 38 ఏళ్ల తరువాత గణతంత్ర వేడుకల్లో బగ్గీని వినియోగించారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ దంపతులు, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, నిర్మల సీతారామన్ తదితరులు హాజరయ్యారు. గణతంత్ర వేడుకల్లో భాగంగా ఉదయాన్నే జాతీయ వార్ మెమోరియల్‌ను ప్రధాని సందర్శించి, నివాళులర్పించారు. తరువాత సైనికుల కవాతు, శకటాల ప్రదర్శన, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. సుమారు 13,000 మంది అతిథులు ఈ వేడుకల్లో భాగస్వామ్య మయ్యారు. మొదటిసారి సుమారు 100 మంది మహిళా కళాకారులు భారతీయ సంగీత వాద్య పరికరాలైన శంఖం, నాదస్వరం, నగారాలను వినిపించారు. సంప్రదాయ బ్యాండ్‌కు బదులుగా శంఖం, నాదస్వరం, నగారాతో ప్రదర్శన ఇచ్చారు. మొత్తం మహిళలతో కూడిన ట్రై సర్వీస్ బృందం కర్తవ్య మార్గ్‌లో కవాతు చేయడం ఇదే మొదటిసారి. నారీ శక్తి పేరుతో మహిళా పైలెట్లు, సెంట్రల్ ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్సెస్ (సిఎపిఎఫ్) మహిళా సిబ్బంది ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం శకటాలను ప్రదర్శించారు. భారత సైనికుల శక్తిని కళ్లకు కట్టాయి. ప్రతిరోజు వాఘాలో బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం జరుగుతుంది. కానీ గణతంత్ర దినోత్సవం రోజు జరిగే వేడుకలు మాత్రం చాలాచాలా స్పెషల్. ఇక్కడ జరిగే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమం చూడడానికి నిజంగా రెండు కళ్లు సరిపోవు. రెండు దేశాల సైనికులు ఎదురుపడి పరస్పరం సెల్యూట్ చేసుకోవడం చూస్తుంటే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. దేశం మొత్తం గణతంత్ర దినోత్సవ శోభతో కళకళలాడుతోంది. రాజధాని ఢిల్లీతోపాటు ప్రధాన నగరాలన్నీ విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్నాయ్.

## పద్మ విభూషణ్ వస్తుందని ఊహించలేదని వెల్లడి



**బ్లడ్ బ్యాంక్‌లో జెండా ఎగరేసిన చిరంజీవి**
**అభిమానం చూపిన ప్రజలకు, ప్రధాని మోడీకి కృతజ్ఞతలు**

దేశవ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో మెగాస్టార్ చిరంజీవి బ్లడ్ బ్యాంకులో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎందరో మహనీయుల తాగ్యఫలం వల్లే ఈ రోజు మనం స్వేచ్ఛగా బ్రతకగలగుతున్నామని అన్నారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం తనకు ఎంతో ప్రత్యేకమైనదని, పద్మవిభూషణ్ అవార్డు ఇచ్చారన్నారు. 2006లో తనకు పద్మభూషణ్ అవార్డు ఇచ్చినప్పుడు అదే ఎంతో గొప్ప విషయంగా భావించానని, ఇప్పుడు పద్మవిభూషణ్ ఇస్తారని ఊహించలేదన్నారు. ఈ పురస్కారానికి తనను ఎంపిక చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చిరంజీవి చెప్పారు. కాగా రాజకీయాల్లో.. సినిమాల్లో.. ఇలా రెండు వేర్వేరు రంగాల్లో ఎలాంటి నేపథ్యమూ లేకుండా అతి సామాన్యులుగా ప్రస్థానాన్ని ప్రారంభించి, తమ స్వయంకృషితో, అద్భుత ప్రతిభతో అత్యున్నత స్థానాలకు ఎదిగిన ఇద్దరు అసామాన్యులైన తెలుగు తేజాలను పద్మవిభూషణ్ పురస్కారం వరించింది. వారిలో ఒకరు మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు కాగా.. మరొకరు తెలుగు చిత్రపరిశ్రమలో మెగాస్టార్‌గా వెలుగొందుతున్న చిరంజీవి. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని.. 2024కుగాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం గురువారం రాత్రి ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం తనను పద్మవిభూషణ్ కు ఎంపిక చేసినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎక్స్ (ట్విటర్) వేదికగా శుక్రవారం ఓ వీడియోను విడుదల చేశారు. పద్మవిభూషణ్ అవార్డు వచ్చిందని తెలిసిన క్షణం ఏం మాట్లాడాలో, ఎలా స్పందించాలో తెలియని పరిస్థితి. నిజజీవితంలో కూడా నా చుట్టూ ఉన్న సమాజంలో అవసరమైనప్పుడు నాకు చేతనైన సాయం చేస్తూనే ఉన్నాను. కానీ నాపై చూపిస్తున్న కొండంత అభిమానానికి ప్రతిగా ఇస్తున్నది గోరంతే. ఈ నిజం నాకు ప్రతిక్షణం గుర్తుకువస్తూనే ఉంటుంది. నన్ను బాధ్యతగా ముందుకు నడిపిస్తుంటుంది. నన్ను ఈ ప్రతిష్ఠాత్మకమైన పద్మవిభూషణ్ అవార్డుకు ఎంపిక చేసిన భారత ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీ గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు అని చిరంజీవి పేర్కొన్నారు.

# గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించిన

## -మంగంపేట్ గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్

## -విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం అందజేసిన మాచ బోయిన శ్రీశైలం

పటాన్చెరు జనవరి 26 (జనవాహిని న్యూస్ ప్రతినిధి (శీనివాస్)ః మంగంపేట్ గ్రామంలో ఈరోజు గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించడం జరిగింది ప్రశాంతి నరేందర్ మాట్లాడుతూ మహనీయులు మన దేశం కోసం ఎన్నో పోరాటాలు చేసి ఎన్నో త్యాగాలు చేసినా ఫలితం వల్లనే మన భారతదేశానికి స్వతంత్రం వచ్చిందని దేశం కోసం పోరాడిన మహాత్ములను గుర్తు చేస్తూ వారి అడుగుజాడల్లో ప్రజలంతా నడవాలని వారి చరిత్రను పూర్తిగా తెలుసుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు యువకులకు గ్రామ సర్పంచ్ ప్రశాంతి నరేందర్ తెలియజేయడం జరిగింది ఉన్నత పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ మచబోయిన మల్లేశం గారి తనయుడు



మచబోయిన శ్రీశైలం విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేపట్టినటువంటి శ్రీశైలంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామ పాలకవర్గం ఉపాధ్యాయులు విద్యార్థులు యువకులు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థులకు అల్పాహారం ఏర్పాటు చేసిన శ్రీశైలం కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

# గ్రామానికి తమ వంతు సహకారం అందిస్తున్న మానవత వాది పిచ్చకుంట్ల దుర్గేష్

## -దుర్గేష్ ను ఘనంగా సన్మానించిన గ్రామ సర్పంచ్ ఖదీర్




పటాన్చెరు జనవరి 26 (జనవాహిని న్యూస్ ప్రతినిధి (శీనివాస్) ః సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని అందూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల దుర్గేష్ సొంత డబ్బులతో గ్రామంలో గల స్కూలుకు పెయింట్ వేయించడం జరిగింది అలాగే తన తల్లిదండ్రుల పేర్ల మీద అమ్మ పిచ్చకుంట్ల బుచ్చమ్మ చిన్నయ్య పేర్ల మీద అండూర్ గ్రామానికి వైకుంఠ రథం ఇప్పించడం జరిగింది గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఖదీర్ ఉప సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి కలిసి దుర్గేష్ ను ఘనంగా సన్మానం చేయడం జరిగింది దుర్గేష్ మాట్లాడుతూ గ్రామానికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈరోజుల్లో తల్లిదండ్రులు ఉన్నా కూడా పట్టించుకోని కొడుకులు ఉన్నారు కానీ తల్లిదండ్రుల దీవెనలు ఎల్లవేళలా ఉండాలని తాను అందిస్తున్న సహాయ సహకారలకు తన తల్లిదండ్రుల పేర్లు ఎల్లవేళలా గుర్తుండాలని వారి పేర్ల మీద గ్రామంలో పలు సేవ కార్యక్రమాలు చేస్తున్న మానవత వాది పిచ్చ కుంట్ల దుర్గేష్ ను ప్రజలు వారు చేస్తున్న సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు శశాంక్ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఖదీర్ గ్రామ సెక్రెటరీ ఉప సర్పంచ్ పాలకవర్గం సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# బిటిపిఎస్ లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం

## - జాతీయ జెండాను ఆవిష్కరించిన సి.ఈ బిచ్చన్న

## - సెక్యూరిటీ సిబ్బంది ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులు

## - ప్రతి కార్మికుడు బాధ్యత గా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవహిణి ప్రతినిధి

భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నందు 75 వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్లాంట్ సి.ఈ బిచ్చన్న జాతీయ నాయకుల చిత్ర పటానికి పూలమాల వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్లాంట్ లో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ సిబ్బంది ముగ్గురికి ప్రోత్సాహక బహుమతులు, ఒక ఇంజనీరుకి సెర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా బిచ్చన్న మాట్లాడుతూ ప్లాంట్ లో పని చేస్తున్న ప్రతి కార్మికుడు బాధ్యత గా పని చేసి సంస్థ అభివృద్ధికి పాటు పడాలని. ఈ గణతంత్ర దినోత్సవం ఎందుకు జరుపుకుంటామో అని వివరించారు. ఆనాడు బ్రిటిష్ వాళ్లు వ్యాపార నిమిత్తం దేశంలో చోర బడి దేశ సంపదను దోచుకుంటూ ప్రజలను పీడిచుకుంటూ వాళు ళ్ళ చేయని అరాచకం లేదు. బ్రిటిష్ వాళ్ళని దేశం నుండి వెల్లగొట్టాలని అనేక పోరాటాలు చేసిన మన స్వాతంత్ర సమరయోధులు ఎందరో మహానుభావుల త్యాగఫలమే దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం లభించింది. అప్పటి మేధావులందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చి మన దేశానికి ఒక చట్టం ఉండాలి ఆ చట్టం ఎలా ఉండాలి అంటే దేశాన్ని ముక్కలు కానివ్వకుండా ప్రజలందరూ కలిసి ఉండేలా చేస్తూ అందరూ సమానంగా జీవించేలా స్వేచ్ఛగా హక్కులను కల్పిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడేలా ఉండాలని ఈ విధంగా పరిపాలన విధానం ఉండేలా ఒక చట్టాన్ని సృష్టించుకోవాలని నిర్ణయించుకున్నారు అప్పటి మేధావి అయిన డాక్టర్ అంబేద్కర్ కి రాజ్యాంగాన్ని రాసే బాధ్యతను నేతలందరూ అప్పగించారు. డాక్టర్



బి.ఆర్ అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల్లో భారత రాజ్యాంగాన్ని రాశారు. దీన్ని పార్లమెంట్ లో ప్రవేశపెట్టగా అది 1950 జనవరి 26న అమల్లోకి తీసుకొని వచ్చారు. జనవరి 26న మనం దేశవ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు, కార్మిక సంఘ నాయకులు ప్లాంట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రివర్ణ జెండా ఎగరవేసిన ఎంపీపీ సద్ది ప్రవీణారెడ్డి

## -ముఖ్య అతిథిగా జడ్పిటిసి కుమార్ గౌడ్



పటాన్చెరు జనవరి 26 జనవాహిని న్యూస్ ప్రతినిధి కావలి (శ్రీనివాస్)ఃబీ గుమ్మడిదల మండల కేంద్రంలో పలు ప్రభుత్వ ఆఫీసుల వద్ద ఎంపీపీ సిద్ధి ప్రవీణ రెడ్డి జెండా ఎగరవేశారు ఈ కార్యక్రమాలలో ఎంపీపీ ప్రవీణారెడ్డి జడ్పిటిసి కుమార్ గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలుపరిచిన సందర్భంగా ఈ యొక్క ఘనతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఆ రాజ్యాంగమే మనకు దిక్సూచి అని భారతదేశం మొత్తం కూడా రాజ్యాంగాన్ని అనుసరించి నడుస్తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ సిద్ధి ప్రమీణారెడ్డి జెడ్పిటిసి కుమార్ గౌడ్ జిల్లా నాయకులు విజయభాస్కర్ రెడ్డి గుమ్మడిదల సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి ఎంపీడీవో తహసిల్దార్ అన్ని శాఖల అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్నార్ కార్మికులతో కాట' సమావేశం అందరికీ అండగా ఉంటా

## -ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు కృషి చేద్దాం : కాట శ్రీనివాస్ గౌడ్






పటాన్చెరు జనవరి 26 (జనవాహిని న్యూస్ ప్రతినిధి కావలి శ్రీనివాస్)ః: పటాన్ చెరు ఇండస్ట్రీస్ అసోసియేషన్ హాల్ లో పెన్నార్ కంపెనీ ట్రేడ్ యూనియన్ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులకు కంపెనీలో ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలియజెయాలని కోరారు, ఐక్యంగా ఉండి తమ హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్మికుల సంక్షేమానికి తామెప్పుడూ అండగా ఉంటామని వారికి భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో పెన్నార్ కంపెనీ కార్మికులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

జనవరి 26 (జనవాహిని న్యూస్

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి జెండా ఎగురవేశారు. అనంతరం రాజ్యంగా రూపకర్త బాబా సాహెబ్ అంబెద్కర్, మహాత్మా గాంధీ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవినాయక్, జిల్లా సెక్రెటర్ పెద్దబోయిన ఐలమల్లు, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అఫ్సర్, మండల నాయకులు బోర గంగయ్య, దస్రు నాయక్, పట్టణ మైనార్టీ అధ్యక్షుడు అజీజ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవికాంత్, బీసీ సెల్ అధ్యక్షుడు మల్లికంటి రాజు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు అజ్మీర శ్రీను, నియోజికవర్గ వ్యవహారా ఇన్చార్జి సాయి, జిల్లా నాయకులు షేక్ అఫ్జల్, మండల నాయకులు కుడితి లక్ష్మారెడ్డి, కుడితి వెంకట్ రెడ్డి, పట్టణ నాయకులు కుడితి నరేష్ రెడ్డి, పట్టణ నాయకులు ప్రమోద్, సురేష్, పట్టణ మైనార్టీ నాయకుడు సాజీద్, రాకేష్,రెంటాల యాకయ్య,బానోతు వెంకన్న,నరేష్,రమేష్,ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతీ పోలీస్ స్టేషన్ లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు

## - సుప్రీంకోర్టు ఊహించని ఆదేశాలు జారీ చేసింది



హైదరబాద్ జనవరి 26 జనవాహిణి ప్రతీ పోలీస్ స్టేషన్లలోను సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అన్ని పోలీస్ స్టేషన్లలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ఎన్ని మాటలు చెప్పినా సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్లలో దారుణమైన అనుభవాలు ఎదురవుతున్నాయి. అధికారం ఉన్నవారికి.. డబ్బులు ఉన్నవారికి పోలీసులు కొమ్ముకాస్తూ.. సామాన్యులపై ఉక్కుపాదం మోపుతున్నారనే ఆరోపణలు మాత్రం పోవటంలేదు. కొన్ని పీఎస్ లు ఏకంగా సెటిల్ మెంట్ల కు అడ్డాగా మారుతున్నాయి. లాకప్ డెత్, బెదరింపులు, వసూళ్లు, అక్రమార్కులకు అండదండగా ఉంటున్నారనే ఆరోపణలతో ఆ వ్యవస్థ పై నమ్మకం లేని పరిస్థితి నెలకొంది. కొన్ని స్టేషన్‌లలో మాటల్లో చెప్పలేని ఘోరాలు కూడా జరగుతున్నాయి. ఇలా పీఎస్ లలో జరిగేది ప్రతీదీ పారదర్శకంగా ఉండాలనే ఉద్ధేశ్యంతో, తద్వారా సామాన్యులకు న్యాయం జరగాలనే యోచనతో పీఎస్ ల విషయంలో సుప్రీం కోర్టు జూలు విదిలించింది. అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయా రాష్ట్రాల సీఎస్ లకు ఆదేశాలు జారీ చేసింది. దీనికి సంబంధించి పనులు ఎంత వరకూ జరిగాయో తమకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కూడా ఆదేశించింది.

# జిల్లా అధికారుల సంక్షేమ సంఘం నూతన డైరీ ఆవిష్కరణ





కామారెడ్డి, జనవరి 26, జనవాహిణి ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో, జిల్లాను వివిధ రంగాల్లో రాష్ట్రంలో మొదటి వరుసలో నిలుపుటలో కృషి బీచేస్తున్న జిల్లా అధికారుల సేవలు ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శు క్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా అధికారుల సంక్షేమ సంఘం ముద్రించిన 2024 నూతన డైరీని అదనపు కలెక్టర్లు మను చౌదరి, చంద్రమోహన్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలు పరుస్తున్న వివిధ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో జిల్లా అధికారులు స్నేహపూర్వక వాతావరణంలో ఒకరినొకరు సమన్వయము చేసుకుంటూ విధులు నిర్వహిస్తుండడం ముదావహమని అన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం ఏర్పాటయిన జిల్లా అధికారుల సంఘం అనతికాలంలోనే అటు సామాజిక కార్యక్రమాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించడం , పదవి బీవిరమణ చేసిన, బదిలీ అయిన, నూతనంగా జిల్లాకు వచ్చిన అధికారులను సాదరంగా ఆహ్వానించి కామారెడ్డి ప్రజలంటే మనసున్న సహృదయులని చాటుతున్నారని అన్నారు. విధుల నిర్వహణలో ఏమైనా ఇబ్బందులుంటే తమ దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు రాజారాం , కార్యదర్శి దయానంద్, ట్రెజరర్ సతీష్ యాదవ్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో జెండా ఎగరవేసిన ఎమ్మెల్యే

కామారెడ్డి జనవరి 26 జనవాహిణి 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జండా ఆవిష్కరించిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి. ఈ సందర్భంగా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



# మండల వ్యాప్తంగా ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





కామారెడ్డి జనవరి 26 జనవాహిణి మండల వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని దోమకొండ మండలం లోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీ ల వద్ద అధికారులు, సర్పంచులు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. దోమకొండ మండల కేంద్రం లో స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో స్థానిక సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించగా, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడిఓ చిన్నా రెడ్డీ , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై టీ మురళి, ఐకెపి వద్ద ఏపీఎం రాజు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ సంజయ్ రావు జాతీయ పతాకావిష్కరణ చేశారు, అంబేద్కర్ విగ్రహం వద్ద , ప్రాథమిక సహకార సంఘం వద్ద చైర్మన్ లు జాతీయ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీడీవో చిన్నా రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని తయారు చేసుకుని దాన్ని అమలు పరిచిన సందర్భం గా ఈ వేడుక జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నా రెడ్డి, ఎంపిపి కానుగంటి శారద , ఎంపివో తిరుపతి రెడ్డి, వైస్ ఎంపిపి బాపురెడ్డి, ఎంపిటిసి లు కడారి రమేష్ , కోట సదానంద, నిమ్మ శంకర్, దోర్నాల లక్ష్మి, శమ్మి, సర్పంచ్ నల్లపు అంజలి మరియు ప్రజా ప్రదినిధులు , గ్రామస్తులు పాల్గొన్నారు..

# సంస్కృతి, సంప్రదాయాల ను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది

## - జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్










కామారెడ్డి, జనవరి 26, జనవాహిణి విద్యార్థి దశ నుంచి దేశభక్తిని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సంస్కృతి, సంప్రదాయాల ను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని చెప్పారు. కామారెడ్డి పట్టణంలో ఇటీవల జాతీయస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు జిల్లా విద్యార్థులు చేపట్టి జాతీయస్థాయిలో ప్రదర్శనకు ఎంపిక కావడానికి కృషి చేయాలని సూచించారు. 8 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 180 మంది విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్, కామారెడ్డి ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, సిపిఓ రాజారాం, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, జిల్లా భూగర్భ జలాల అభివృద్ధి అధికారి సతీష్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి వరదారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గడికోటలో మన సంస్కృతి మేళ




కామారెడ్డి జనవరి 26 జనవాహిణి కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో నీ గడికోట లో మన సంస్కృతి మేళాను అంగరముగా వైభవంగా నిర్వహించడం జరిగింది మన సంస్కృతి మహిళా కి ప్రత్యేక అతిధులుగా వివిధ సంస్థానాలకు చెందిన వారసులు దోమకొండ గడికోట వారసులు కామినేని అనిల్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి మన సంస్కృతి మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సంస్కృతి కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా గతంలో వాడినటువంటి నాణాల ప్రదర్శన, సేంద్రియ ఎరువులు ,సేంద్రియ విత్తనాలు, సేంద్రియ పప్పు దినుసులు, డ్రోన్ ఆధారిత వ్యవసాయ పనిముట్లు, వాటర్ ప్యూరిఫైయర్, మట్టి పాత్రలు సుగంధ భరితమైన అగరబత్తులు, చేతి అల్లికలతో తయారుచేసిన బ్యాగులు, చేనేత టవల్స్, బ్లాంకెట్స్ ,పద్మపాని సొసైటీ వారి ద్వారా ఏర్పాటు చేసిన తక్కువ నీటిలో వరి సాగు విధానం, రిలయన్స్ వారి ద్వారా మోడల్ కిచెన్ గార్డెన్ ,ఆరోగ్యానికి సంబంధించిన వివిధ రకాల మెడిసిన్ ఆర్గానిక్ బెల్లం, పిల్లలచే తయారు చేయబడిన వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టు, తెలంగాణ వంటలు వారి ప్రదర్శన మరియు అమ్మకాలు చేయడం జరిగింది. షీ టీం వారి ద్వారా అవగాహన కార్యక్రమం , పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ మరియు పద్మపాని స్వచ్ఛంద సంస్థ కామారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో వరి సాగులో తడి పొడి పద్ధతి విధానంపై దోమకొండ గడికోట లో స్టాల్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్ర్యమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , జడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్, దోమకొండ గడికోట వారసులు అనిల్ కుమార్ పాల్గొనడం జరిగింది. తడి పొడి పద్ధతి పాటించడం ద్వారా రైతులకు నీటిని ఆదా చేయడంతో పాటు వరిలో దోమపోటు మరియు అగ్గి తెగులు రాకుండా అధిక దిగుబడులు సాధించి. అత్యంత హానికరమైన మీథేన్ అనే వాయువును తగ్గించడం జరుగుతుంది. పద్ధతి నాటువేసిన మూడవ వారం నుంచి పొట్టదశ వరకు ఈ పద్ధతిని పాటించడం జరుగుతుంది. స్టాల్ ఏర్పాటు చేసుకొని ఇక్కడికి వచ్చినటువంటి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పటేల్ జడ్పిటిసి తీగల తిర్మల్ గౌడ్ ,గడికోట ట్రస్ట్ మేనేజర్ బాబ్జీ ,పద్మపాని సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వినాయక్ ,వివిధ మండలాల కోఆర్డినేటర్ లు , సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్ ,ఎంపీపీ శారద నాగరాజ్ తహసిల్దార్ ,ఎంపీడీవో స్థానిక ప్రజాప్రతినిధులు దోమకొండ ట్రస్ట్ ప్రతినిధులు గణేష్ ,రాజశేఖర్, శ్రీనివాస్, ఆనంద్, శ్రీకాంత్ ,వెంకటలక్ష్మి ,కల్పన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్







**కామారెడ్డి, జనవరి 26, జనవాహిని** 75వ గణతంత్ర దినోత్సవం సంధర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వేడుకలలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం సిద్దించిన తరువాత భారత దేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగిందని అన్నారు. కొత్తగా దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28 న డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి అతి పెద్ద రాజ్యాంగాన్ని లిఖించుకున్నామన్నారు. 1930 లో పూర్ణ స్వరాజ్య కోసం ప్రకటన చేసి జనవరి 26 నా పూర్ణ స్వరాజ్య జయంతి దినోత్సవం జరుపుకోవాలని పిలుపునిచ్చి, ఆ తేదీ ప్రాముఖ్యత దృష్ట్యా బ్రిటిష్ కాలం నటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దు చేస్తూ జనవరి 26, 1950 నుండి నూతన రాజ్యాంగం అమలులోకి తెచ్చుకున్నామన్నారు. . నాటినుండి భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రామాల ప్రగతిని ప్రస్తావిస్తూ ...... అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ బీసంక్షేమ ఫలాలు అందించాలనే తపనతో తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, అందులో భాగంగా ఆరు గ్యారంటీల అమలుకు హామీ ఇచ్చి, రెండు గ్యారంటీలను ఇప్పటికే నెరవేర్చిందని అన్నారు. అందులో మహాలక్ష్మి పధకం క్రింద జిల్లాలో 27 లక్షల 75 వేల మంది మహిళలు ఆర్.టి.సి. బస్సులలో ఉచితంగా ప్రయాణించారన్నారు. అదేవిధంగా ప్రజలకు ఆందుబాటులో ఉంటూ పారదర్శమైన పాలన అందించుటకు గత జనవరి 28 నుండి ఫిబ్రవరి 6 వరకు ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం క్రింద జిల్లాలో ని 526 గ్రామ పంచాయతీలు, 80 మునిసిపల్ వార్డులలో 6 గ్యారంటీల కోసం 2,94,799 ధరఖాస్తులతో పాటు ఇతర సమస్యల గురించి 13,367 దరఖాస్తులు స్వీకరించి కంప్యూటరీకరణ చేశామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. రైతన్నలకు వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్ తో పాటు పంట పెట్టుబడి సాయం అందిస్తున్నదని అన్నారు. 2 లక్షల రూపాయల పంట రుణాల మాపీకి ప్రభుత్వం బ్యాంకులతో సంప్రదింపులు జరుతున్నదని, పద్ధతి ప్రకారం ప్రక్రియ పూర్తి చేయుటకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నదని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా యువ తకు ఉపాధి, ఉద్యోగ కల్పన, నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు.ప్రజలు కూడా జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం శాసన సభ ఎన్నికలు సజావుగా నిర్వహించుటలో చిత్తశుద్ధితో పనిచేసిన అధికారులకు, ఉత్తమ సేవలు అందించిన పలువురు ఉద్యోగులకు కలెక్టర్ జితేష వి పాటిల్, ఎస్పీ సింధు శర్మ, పార్లమెంటు సభ్యులు బి బి పాటిల్, జిల్లా పరిషద్ చైర్ పర్సన్ దఫెదర్ శోభ, ఏమ్మెల్యే కా టిపల్లి వెంకటరమణ రెడ్డి, ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మను చౌదరి, చంద్ర మోహన్, ట్రైనీ ఎస్పీ కాజల్ సింగ్, ఆర్ డి. ఓ లు తదితరులు పాల్గొన్నారు

అంబరాన్ని తాకిన సాంస్కృతిక ప్రదర్శనలు 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాభారతిలో ఏర్పాటుచేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అంబరాన్ని తాకాయి. ఈ వేడుకలకు విద్యార్థులు చేసిన నృత్యాలు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన పాటలు, అతిథులను, ప్రజలను ఆకట్టుకున్నాయి. దేశభక్తి గీతాలు, సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలంటూ జానపద గేయాలకు చిన్నారులు చేసిన నృత్యాలు ఆకర్షించాయి. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాడిన పాటలతో కళా భారతి వేదిక దద్దరిల్లింది. జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్ కుటుంబ సభ్యులతో పాటు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ దంపతులు, జిల్లా అధికారులు సాంస్కృతిక ప్రదర్శనలను వీక్షించారు. సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొన్న విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందించి అభినందనలు తెలిపారు.

# గ్రామ పాలక వర్గనికి సన్మానం



**జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జనవరి 26:**

గణతంత్ర దినోత్సవం రోజున బషీరాబాద్ మండలంలోని జీవన్గి గ్రామ పాలక వర్గని పంచాయతీ నుండి పాలక వర్గని సన్మానించడం జరిగింది.విరి పదవీ కాలం జనవరి 31 ముగుస్తునందున్న ఇన్ని రోజులు చేసిన సేవకు గాను సర్పంచ్ ను,వార్డ్ మెంబర్లను, గ్రామ పంచాయతీ,మరియు గ్రామస్థులు కలిసి పూల దండలు, శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ కోటపు నవనీత సుదర్శన్ రెడ్డి,ఉప సర్పంచ్ బోయిని జగదీశ్వర్ పంచాయతీ కార్యదర్శి అన్నారం ప్రకాశ్,వార్డ్ మెంబర్లు, ఎన్.యాదమ్మ, ఈ.ఈరమ్మ, పి.పద్మమ్మ, సి.మల్లికార్జున్, వై.అరుణ్ కుమార్, ఆర్.దేవెంద్రప్ప, పి.నాగేశ్వర్ రావు, కే.పార్వతప్ప,వీరిని గ్రామం నుండి మరియు పంచాయతీ నుండి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు వీరారెడ్డి,నరేందర్ రెడ్డి, మాధవ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, రాంరెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పి.సునీత
నర్సింలు,భీమప్ప,రాజు,బాలకృష్ణ,నర్సింహులు,బసప్ప,రాములు,
పాండు,గోపాల్, నర్శప్ప తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ల్యాండ్ లాబరేటరీ సౌజన్యంతో

# ఓవర్ హెడ్ ట్యాంక్ శంకుస్థాపన

### -పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు జనవరి 26 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం జిన్నారం మండల పరిధిలోని ఖాజిపల్లి గ్రామంలో న్యూ ల్యాండ్ పరిశ్రమ సౌజన్యంతో 30 లక్షల రూపాయల నిధులతో నిర్మించ తలపెట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్ ప్రజాప్రతినిధులు న్యూ ల్యాండ్ యజమాన్యం స్థానిక ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

## ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా చిన్నారెడ్డి



**కామారెడ్డి జనవరి 26 జనవాహిని** కామారెడ్డి జిల్లాలో ఉత్తమ మండల అభివృద్ధి అధికారిగా చిన్నారెడ్డి ఎన్నికయ్యారు ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, పార్లమెంట్ సభ్యులు బి.బి. పాటిల్,ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి , జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దఫెదర్ శోభ చేతుల ద్వారా ఉత్తమ ప్రశంసా పురస్కారాన్ని అందుకోవడం జరిగింది ఆయన తీసుకున్న చర్యలను ఈ సందర్భంగా అభివర్ణించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదిరులు ఉన్నారు

## సామాజిక సేవ ప్రశంసా పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ వేద ప్రకాష్..



**కామారెడ్డి జనవరి 26 జనవాహిని** కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెంబర్ తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపాల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్ కి ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రక్తదానంలో చేస్తున్న కృషి,తల సేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను, ఉత్తమ ప్రశంస పురస్కారాన్ని కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పార్లమెంటు సభ్యులు బి.బి. పాటిల్,ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి చేతుల ద్వారా అందుకోవడం జరిగిందని ఐ వి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు తెలియజేశారు. 2007 లో కామారెడ్డి రక్తదాతల సమూహన్ ఏర్పాటు చేయడం జరిగిందని 15 సంవత్సరాలుగా ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేస్తూ ప్రాణాలను కాపాడడం జరుగుతుందని రక్తదానానికి సహకరించిన రక్తదాతలకు,మీడియా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి జనవరి 26:**

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జనవరి 26 శుక్రవారం నాడు ఉదయం బషీరాబాద్ మండల పరిధిలోని అన్ని కార్యాలయాలు, పాఠశాలలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు తహశీల్దార్ కార్యాలయం,మండల ప్రజాపరిషత్, ఎంఇఓ, కార్యాలయలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రాజకీయ నాయకులు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్బంగా పలువురు నేతలు మాట్లాడుతూ అంబేద్కర్ ఏంతో కష్టపడి రెండూ సంవత్సరాల పదకొండు నెలల పదెనిమిది రోజులు శ్రమించి మనకు రాజ్యాంగాన్ని అందించడం జరిగింది. ఇప్పటికీ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు అవుతుంది.ఆ మహనీయుని అందరూ తప్పక గుర్తు చేసుకోవాలి అని కొనియాడారు. ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రకారమే దేశం ముందుకు సాగుతుందని, స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వం,వంటి హక్కులను కూడా మనం ఈ రోజు పొందుతున్నాము అంటే దానికి కూడా రాజ్యాంగమే మూలం అని అన్నారు.

# చిట్కుల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

## -ప్రజలంతా జాతీయభావం పెంపొందించుకోవాలి నీలం మధు ముదిరాజ్



**పటాన్చెరు జనవరి 26 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)** బీపటాన్చెరు ప్రజలంతా జాతీయ భావం పెంపొందించుకోవాలని నీలం మధు ముదిరాజ్ అన్నారు75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని చిట్కుల్ గ్రామపంచాయతీతో పాటు పలు కాలనిలలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాజ్యాంగ సృష్టికర్త అంబేద్కర్ స్ఫూర్తితో దేశ ఐక్యతను చాటుతూ ప్రతీ ఒక్కరూ గణతంత్ర వేడుకలను జరుపుకోవాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. ఉపాధ్యాయుల వినతి ని పరిగణలోకి తీసుకుని విద్యార్థుల తాగునీటి కోసం ఎన్ఎంఆర్ యువసేన తరపున డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కవిత ఉప సర్పంచ్,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు,యువజన సంఘాలు, విద్యార్థులు, కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.



# మైత్రి మైదానంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






## -పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్చెరు జనవరి 26 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)-** బీపటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి క్రీడా మైదానంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. పోలీసు వారు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రభుత్వ అధికారుల మధ్యలో శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం. అనంతరం పాఠశాల విద్యార్థులు కవాతు నిర్వహించి ఎమ్మెల్యేకి వందన సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి నృత్యాలు అందర్నీ అలరించాయి. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు విద్యార్థి విద్యార్థులు ఉపాధ్యాయులు యువకులు భారీ ఎత్తున ప్రజలు పాల్గొని ఘనంగా గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరిగింది.

# మండలంపై ఎగిరిన మువ్వన్నెల జెండా




**జనవాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 26** అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న స్వాతంత్రానికి రాజ్యాంగబద్ధత కల్పించినఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల పోరాటాల ద్వారా గెలిచిన ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనినేడు ప్రజలే పాలకులైన రోజు కాబట్టి స్వాతంత్ర సమరయోధులను స్మరిస్తూ,75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నేటి బాలలు రేపటి పౌరులు కులమత బేధాలు లేకుండా ప్రజాస్వామ్యంలో అందరూ సమానం అనే ఉద్దేశంతో కలిసికట్టుగా భిన్నత్వంలో ఏకత్వం అనే విధంగా మన భారతదేశం ముందుకు సాగుతుంది దీనినీ యువత ముందుకు నడిపించే బాధ్యత కూడా ఉంది అని మహమ్మదాబాద్ మండల ఎమ్మార్వో యేసయ్య సూచించారు ఇట్టి కార్యక్రమంలో మండల ఆర్ ఐ యాదయ్య డిప్యూటీ తాసిల్దార్ శేఖర్ సీనియర్ అసిస్టెంట్లు మండల మాజీ ఎంపీపీ శాంతి రంజాన్ గ్రామ సర్పంచ్ పార్వతమ్మ మండల అధికారులు వర్కర్లు ఆయా పార్టీల రాజకీయ నాయకులు పాల్గొనడం జరిగింది.

# జిన్నారం మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## - జిన్నారం మండల ఎంపీపీ దమ్మగౌని రవీందర్ గౌడ్

**పటాన్చెరు జనవరి 26 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)** బీ జిన్నారం మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని జిన్నారం మండల కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలలో, అంబేద్కర్ విగ్రహం వద్ద, మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో జిన్నారం మండల ఎంపీపీ ధమ్మగౌని రవీందర్ గౌడ్ జెండాను ఎగరవేసారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వంటి మహనీయులు మన దేశం కోసం రచించినటువంటి భారత రాజ్యాంన్ని ఈరోజు అమలు పరిచిన సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలిపారు. ఎన్నెన్నో త్యాగాల ఫలితమే మన ఈ స్వాతంత్ర భారతం అలాంటి దేశంలో గత 10 సంవత్సరాలుగా దొరల పాలనలో ఉన్న తెలంగాణ రాష్ట్రం బానిసత్వం నుంచి విముక్తి కలిగించుకొని మరో నవశేఖం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా శాంతికి చిహ్నం గామూడు రంగులు బెలూన్స్ ను గాలిలోకి వదిలి స్వేచ్ఛ తెలంగాణలో అడుగుపెడుతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఎంపీటీసీ జానా బాయ్, ఎంపీటీసీ



కోరబోయిన లావణ్య నరేష్, ఎంపీడీవో రాములు జిన్నారం మండలం ప్రభుత్వ అధికారులు యువజన సంఘాల నాయకులు మరియు ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదిరాజుల భవనం పై

# మువ్వన్నెల జెండా



**జన వాహిని న్యూస్ (ప్రతినిధి) జనవరి 26** మహబూబ్నగర్ జిల్లా లోని మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ముదిరాజుల మత్స్య సహకార సంఘం పై మువ్వన్నెల జెండా ఎగరవేయడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కొత్త నర్సింలు వైస్ చైర్మన్ కేశవులు డైరెక్టర్లు సంఘ సభ్యులు గ్రామ ముదిరాజ్ యువకులు విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది .ఇటి కార్యక్రమాన్ని ఉద్దేశించి మత్స్య సహకార సంఘం చైర్మన్ కొత్త నరసింహులు మాట్లాడుతూ బీసీలను రాజకీయ పార్టీలు తొక్కలనే ఉద్దేశంతో ఎక్కడ కూడా మనకుఅవకాశం లేనట్టుగా వ్యవహరిస్తున్నారు అయితే రాష్ట్ర మొత్తం కానీ దేశం లో ఎక్కడైనా ముదిరాజు బిడ్డలు అంతా ఏకమై ఒకే మాటపై ఉంటే మనలను ఎదిరించే వారే ఉండరని మనం అనుకున్న వాళ్లే ఈరోజు ముఖ్యమంత్రులు మంత్రులుగా ఉండే అవకాశం ఉందని అది దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు విద్య వ్యాపార పరంగా ఎదగాలని కలిసి ఉంటే కలదు సుఖం అనే నినాదంతో బీసీలమంతా ఐకమత్యంతో ఉండాలని ముదిరాజ్ గ్రామ యువకులకు మహిళలకు అందరిని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు జెట్టి నర్సింలు ఆయా గ్రామాల అధ్యక్షులు కోశాధికారులు యువకులు పాల్గొనడం జరిగింది.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన

## - జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి



**పటాన్చెరు జనవరి 26 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)** బీసంగారెడ్డి పట్టణం లో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో 75వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదేల్లి రవీందర్, పులిమామిడి రాజు, అసెంబ్లీ కన్వీనర్ రాములు, జనార్ధన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి మాణిక్యం రావు పాటిల్, విష్ణు వర్ధన్ రెడ్డి రాజు గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మహిళా నాయకురాలు మిణా గౌడ్ ఇతర నియోజకవర్గాల మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన

## - కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్



**పటాన్చెరు జనవరి 26 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)-** బీఅమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎన్.ఆర్.ఐ శ్రీనివాస్ నగర్ కాలనీ, అశోక్ నగర్ ఆటో స్టాండ్, బీరంగూడ గుట్ట కమాన్, టైలర్స్ కాలనీలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి, జాతీయ జెండాను ఆవిష్కరించిన సంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఉన్నత అధికారులు విద్యార్థులు యువకులు ప్రజలు భారీ ఎత్తున పాల్గొని ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది.